**International Biodiversity conference 2012 18th Day on 18th October 2012 in Hyderabad International Convention Centre**

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షస్ సెంటర్ లో పద్దెనిమిది రోజు అంతర్జాతీయ**

**జీవవైవిధ్యం సదస్సు**

The Government of India in collaboration with United Nation Development Programme (UNDP) announced Biodiversity award 2012 in Hyderabad on 17 October 2012.

The programme was hosted by the Ministry of Environment and Forests.The award recognizes the outstanding models of biodiversity governance across the country. The award was actually presented at ministerial reception of Eleventh Conference of the Parties to the Convention on Biological Diversity.

With the presentation of Award, the Minister of Environment and Forests Jayanthi Natarajan announced that the India Biodiversity Awards will now be given annualy, to mark International Biodiversity Day on 22 May each year.

The women who led the ecological restoration of Gundlaba village in Odisha's Puri district after the 1999 super cyclone are among the four winners of the first India Biodiversity Awards. The awards, instituted by the Ministry of Environment and Forests and the UNDP will be an annual feature.

**Winners**

Charudei, a frail woman from the Odisha village who has led renewal of mangroves and casuarina groves collected the award at a ministerial reception on Wednesday evening from Union Environment Minister Jayanthi Natarajan, at the ongoing Convention on Biological Diversity conference. The award was for 'community stewardship' by the Pir Jahania Jungle Suraksha Committee of Gundlaba This year, the other awardees are: Shankarpur Village Gram Panchayat of Gadchiroli, Maharashtra (for decentralised management), Van Utthan Sansthan of Udaipur, Rajasthan (co-management), and Periyar Tiger Reserve (protected area). Receiving the award, the Deputy Director of Periyar Tiger Reserve, Sanyajankumar, said the vast park received over seven lakh visitors a year, and had been a forerunner in creating a Foundation attached to the protected area to advance conservation.

హైదరాబాద్ వేదికగా నిర్వహి స్తున్న జీవవైవిధ్య సదస్సు - 11 సందర్భంగా జీవవైవిధ్య పరిరక్షణకు నడుంబిగించిన స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం, ఐక్యరాజ్య సమితి సంయుక్తంగా అవార్డులు అందజేశాయి .దేశ వ్యాప్తంగా జీవైవిధ్య రక్షణకు కృషిచేస్తున్న 150 సంస్థలు నుంచి నామినేషన్లు స్వీకరించారు. అవార్డులను ఎంపిక చేసేందుకు ప్రముఖ వ్యవసాయవేత్త, ప్రొఫెసర్ ఎం.ఎస్. స్వామినాథన్ అధ్యక్షతన ఆరుగురు సభ్యులతో జూరీ కమిటీ నాలుగింటిని ఎంపిక చేసినట్లు కేంద్ర పర్యావరణ, ఆటవీశాఖ సంయుక్త కార్యదర్శి హేంపాండే తెలిపారు. నేడు హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యుఎన్‌డిపి ప్రతినిధులు శ్రీనివాసన్ ఐయర్, క్యాట్‌లిన్ విజన్, యుఎణ్డిపి పర్యావరణ బృంధం డైరెక్టర్ వీర్లే వండీవర్డ్ తదితరులు ప్రసంగించారు.

భారత్‌లో జీవవైవిధ్యన్ని పరిరక్షిస్తూ, సామూహిక కృషిచేస్తున్న నాలుగు గ్రామాలకు ఈ అరుదైన అవార్డు దక్కిందని, వీరికి మెమోంటోతోపాటు రూ.లక్ష రూపాయలు నగదు బహుమతిని కేంద్ర ఆటవీ, పర్యావరణ శాఖ మంత్రి జయంతినటరాజన్ అందజేసినట్లు తెలిపారు. జీవావరణ పరిరక్షణకు స్థానికంగా ఉండే ప్రజలను ప్రోత్సహించేందుకు ఈ అవార్డులను ప్రకటించినట్లు తెలిపారు. అ అవార్డులు ఒరిస్సా, మహారాష్ట్ర, రాజస్థాన్, కెరళకు దక్కాయన్నారు. అయితే ఈ అవార్డులను యేటా జీవవైవిధ్యానికి కృషిచేసే సంస్థలు, వ్యక్తులకు అందజేస్తామని భారత ప్రభుత్వ ప్రతినిధి సురేఖా సబర్వాల్ తెలిపారు.

**పిర్ జహానియా జంగిల్ సమాఖ్య కమిటీ....**

ఒరిస్సాలోని గండ్లాబాలో 1999లో వచ్చిన సూపర్ సైక్లోన్‌తో జీవనోపాధులకు భారీగా నష్టం జరిగింది. దేవి నది ఒడ్డున ఉన్న గుండ్లాబా గ్రామ మహిళలు తమ ప్రజల జీవితాను పునర్నిర్మించేందుకు అటవీ సంరక్షణ కమిటీగా ఏర్పాటుచేసుకొని మడ అడవుల సంరక్షణ, ఆలివ్ రిడ్లీ తాబేళ్ల సంతానోత్పత్తి ప్రాంతాల సంరక్షణపై దృష్టిని నిలిపారు. మహిళలు స్వచ్ఛందంగా చేపట్టిన పురుజ్జీవన, సంరక్షణకార్యక్రమాలు ఆ ప్రాంతాన్ని మార్చేశాయి. 12ఏళ్లలో ఆటవీ విస్తీర్ణాన్ని 63శాతం పెంచేశారు. దీంతో గతంలో

కుటుంబానికి ఒక కిలో దొరికే చేపలు నేడు 5కిలోలవరకు దొరుకుతున్నాయి.

**శంకర్‌పూర్ గ్రామ పంచాయతీ**

మహాబు□రాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో మారుమూలన శంకర్‌పూర్ గ్రామపంచాయతీ ఉంది. 32మంది గ్రామస్తులు కలిసి 2002లో అటవీ హక్కుల చట్టం 2066 కింద 600 హెక్టార్ల భూమిని సామూహిక ఆటవీ హక్కుల కింద అందజేశారు. గత దశాబ్ధకాలంగా శంకర్‌పూర్ గ్రామ పంచాయతీ జీవవైవిధ్య సంరక్షణ కార్యక్రమాలలో పాల్గొంటూ స్థానికంగా జీవనోపాదులను పెంపొందిస్తున్నది. క్షీణిస్తున్న అడవుల పునరుజ్జీ వానికి రాష్ట్ర అటవీశాఖతో కలిసి ఉమ్మడి అటవీ యాజమాన్య(జెఎఫ్ఎం) ప్రాజెక్టులను 2004- 2007లో పంచాయతీ ఆధ్వర్యంలో చేప్టారు. ప్రతి ఒక్క కుటుంబం నుంచి ఒకరితో జీవవైవిధ్య యాజమాన్య నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ గ్రామంలో వేటను నిషేధిం చటం, అటవీప్రాం తాలలో పశువులు మేయకుండా చూడ టం, మొక్కలను నాటటం వంటి కార్యక్రమాలను చేపట్టింది.

**వన ఉత్థాస్ సంస్థాస్ ఉదయ్‌పూర్.**

రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఉమ్మడి అటవీ యాజమాన్యం( వన ఉత్థాన్ సంస్థాన్) కార్యక్రమాలను 1997లో ప్రారంభించి నేడు ఈ సంస్థ 240 గ్రామాలలోని 67వేల హెక్టార్ల అటవీ భూముల సంరక్షణ, యాజమాన్య నిర్వహణ కార్యక్రమాలను చేపడుతున్నది. పశువులు అధికంగా మేయటం, గనులు, అటవీభూములను చట్టవిరుద్ధంగా ప్రైవేటు పరం చేయకుండా అడ్డుపడుతోంది. అటవులను పెంపొందించటంతో వృక్ష, జంతుజాతుల సంపద గణనీయంగా పెరిగింది. విప్పపూలు, పండ్లు, జిగురు, తేనె. బీడీ ఆకులను ప్రజలు సేకరిస్తూ జీవనోపాధిపొందుతున్నారు.

**పెరియార్ రిజర్వ్ టైగర్ ప్రాజెక్టు**

కేరళలోని థెక్కడి జిల్లాలో ఫౌండేషన్ నిర్వహిస్తున్న పెరియార్ టైగర్ రిజర్వ్ సంరక్షణ వన్యప్రాణుల సంరక్ష ణకు ఎంతో కృషిచేస్తున్న ది. కమ్యూనిటీ ఆధారిత జీవవైవిధ్య సంరక్షణ, పులుల సంరక్షణలతో పాటు ఎకో డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు అవసరమైన వనరుల నిమిత్తం పెరియార్ ఫౌండేషన్ రిజర్వు ఫారెస్టును ప్రారంభించింది. ఈ ఫౌండేషన్ ద్వారా దాదాపుగా 40వేల మంది ప్రజలు తమ తమ నైపుణ్యాల ఆధారంగా జీవవైవిధ్య సంరక్షణకు పాడుపడుతున్నారు. పులులు, ఇతర జంతువుల జాడను కనిపెట్టేందుకు గిరిజన యువతతో సుశిక్షులైన టైగర్ మానిటరింగ్ బృంధాన్ని ఏర్పాటు చేశారు. దీంతో 2005లో 16.95శాతం ఉన్న ఏనుగుల జనాభా 2010లో 27.4శాతానికి పెరిగింది.

కమ్యూనిటీ ఆధారిత ఎకో టూరిజయం కార్యక్రమాల ద్వారా 2011-12లో 15మిలియన్న రూపాయల ఆధాయం సమకూర్చుకుంది. అయితే ఫారెస్టులో ప్రజల సందర్శణకు సైతం అనుమతి ఇస్తున్నామని, దీనికితోడుగా ప్రతి ఏటా కోటి మంది అయ్యప్ప భక్తులు ఆడవీనుంచి పాదయాత్రగా శబరిమలైకి వెళ్తుంటారని ఓ అధికారి తెలిపారు.

**మిడోరి జీవవైవిధ్య అవార్డుల ప్రదానం**

అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సు భాగస్వామ్య పక్షాల సమావేశః సందర్భంగా జీవవైవిధ్యం 2012 మిడోరి అవార్డులను ప్రకటించారు. మెరైన్ ఎకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ జువాస్ కార్లోస్ కస్టిల్లా, ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేషనల్ బయోడైవర్సిటీ అధ్యక్షుడు డాక్టర్ రోడ్రిగో గేమెజ్ లోటో, సెంటర్ ఫర్ నేషనల్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ స్టడీస్‌కు చెందిన డాక్టర్ వొక్వేలకు ఈ అవార్డులు లభించాయి. విజేతలు ఒక్కొక్కరికి లక్ష అమురికణ డాలర్లు లభిస్తాయి. ప్రపంచ, ప్రాంతీయ, స్థానిక స్థాయిల్లో జీవవైవిధ్య సంరరక్షణకు, సుస్థిర వినియోగానికి కృషిచేసిన వ్యక్తులకు అ అవార్డులను రెండేళ్లకోసరి అందజేస్తారు.